# శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి బదలీ..

**- జేఈఓ(హెల్త్ అండ్ ఎడ్యుకేషన్) కార్యాలయ సీసీగా నియామకం..**

**- శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయ నూతన ఇన్‌స్పెక్టర్‌గా యశ్వంత్ నియామకం**



**పుంగనూరు – మార్చి 26 :** పుంగనూరు టీటీడీ పరిధిలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారి ఆలయంలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సి.కృష్ణమూర్తి బదిలీ అయ్యారు.. తిరుపతిలోని జెఈఓ (హెల్త్ అండ్ ఎడ్యుకేషన్) కార్యాలయానికి సి.సి.గా బదిలీ చేయడం జరిగింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన టీటీడీ యజమాన్యం... పదినెలల పాటు ఆలయంలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వ హించారు. శ్రావణ మాసం, వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతి శనివారం దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.. అదేవిధంగా ప్రతిరోజూ ఉదయం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నాం. ఆలయంలో పోటు (వంటగది) నిర్మాణం పూర్తి కావడానికి, రథ మండపముకు షెడ్ ఏర్పాటు కావడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఆలయ నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ఆలయ అర్చకులకు, సిబ్బందికి, దాతలకు, ఉభయదారులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన స్థానంలో ఆలయ ఇన్‌స్పెక్టర్‌గా జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్ నియమితులైనారు.

# టీటీడీ శ్రీ వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



**తిరుమల – , మార్చి 26 :** ది చెన్నై షాపింగ్ మాల్ అధినేత మద్రివెంకటరెడ్డి మద్రి రిటైల్ లిమిటెడ్ సంస్థ పేరిట టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదానట్రస్టుకు గురువారం రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్‌క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఛైర్మన్ అభినందించారు.

# జలం సంరక్షణ పోస్టుల విడుదల



**రేణిగుంట – మార్చి 26:** రేణిగుంట పట్టణంలో జన విజ్ఞాన వేదికఆధ్వర్యంలో రేణిగుంట హైస్కూల్‌లో గురువారం జలం రక్షణ వారోత్సవాల పోస్టర్లువిడుదల చేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన మండల కార్యదర్శి కుప్పుస్వామి,అధ్యక్షులు అలాబక్షలు జల సంరక్షణ అవకాశాలు గురించి ప్రసంగించారు. ధనాపేక్షతో చమురు కోసం యుద్ధాలు చేసే బడా దేశాన్ని నేతలు జల సంరక్షణ కోసంఆలోచించాలి భవిష్యత్తులో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి. ఈ సంవత్సరం జలదినోత్సవం నేపథ్యం వాటర్ అండ్ జటర్ ఎక్కడ బీరు పుష్కలంగా లభిస్తుంది అక్కడలింగ సమానత్వం ఉంటుంది. 2030 సంవత్సరానికి పారిశుధ్య లో సుస్థిర అభివృద్ధిసాధించాలని తెలియజేశారు. అల్లాబక్ష మాట్లాడుతూ తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కునేందుకు జన విజ్ఞాన వేదిక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థల్లోఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేశారు. సైన్స్ టీచర్ విజయమాట్లాడుతూ నీటిని విచ్చలవిడిగా వాడకం వల్ల నీరు మాయమవుతుంది. కనుక నీటిని పొదుపుగా వాడి రక్షించుకోవాలన్నారు. అనంతరం ప్లే కార్డులతో నినదించారు.

# సిబ్బంది సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి



**శ్రీకాళహస్తి – మార్చి 26 :**సిబ్బంది సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి చెందగలదని కడప జోన్ ఈడి రాఘవకుమార్ తెలిపారు. శ్రీకాళహస్తి డిపో పర్యవేక్షణలో భాగంగా గురువారం ఈడి డిపోలోని అన్ని విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్ అభివృద్ధి కొరకు పలు సూచనలు, సలహాలు అంది ంచారు. శ్రీకాళహస్తి డిపో రెవెన్యూ పెంచుటకు ఖాళీ స్థలాలను గుర్తించి దుకాణాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే నెల్లూరు మార్గంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడపాలని డిపో మేనేజర్ కు సూచించారు. గ్యారేజ్‌కి వెళ్లి గ్యారేజ్‌సమస్యలు తెలుసుకుని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. సంస్థఅభివృద్ధిలో సిబ్బంది శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు. అనంతరం అన్నియూనియన్ నాయకులు ఈడీని సత్కరించినారు. అలాగే డిపో ఆవరణంలో మొక్కనునాటారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిపిటీఓ జగదీష్, డిప్యూటీ సిటిఎం విశ్వనాథ్, కడప ఈఈ పోతురాజు, డిపో మేనేజర్ ఎం.రేవతి, ఎం.మారయ్య, ఎం.ఎఫ్ చక్రవర్తి,

# ఉపాధి హామీ నిధులతో వేగంగా గ్రామీణాభివృద్ధి

- తంబళ్లపల్లి నియోజకవర్గంలో రూ.4.20 కోట్ల పనులు
- మార్చి 31లోపు అన్ని పనులు పూర్తి చేయాలి
- అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం



**మదనపల్లి –, మార్చి 26:** గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉపాధి హామీ అనుసంధానం నిధులతో చేపట్టిన మౌలిక వసతుల పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తంబళ్లపల్లి మండ లంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన నిర్వహించి సుమారు రూ. 4.20 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్లు, కాలువల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యత,పురోగతిని సమీక్షిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు,డ్రైనేజీలుఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకుసౌకర్యవంతమైన జీవన విధానాన్ని అందించడం ప్రభుత్వప్రధాన లక్ష్యమని, ఈ దిశగా అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ రవాణా, డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత 45 రోజుల్లో జిల్లాలో రూ.37 కోట్ల అంచనాతో 92 కిలోమీటర్ల కొత్త రహదారుల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని పనులను నాణ్యత ప్రమాణాలతో మార్చి 31లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శ్రీనివాస కాలనీలో రూ.36 లక్షలతో నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులను, అలాగే తంబళ్లపల్లి ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రూ.35 లక్షలతో చేపట్టిన పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థలో నీరు నిలువ కాకుండా సజావుగా ప్రవహించేలా చూడాలని, ప్రతి ఇంటి పైప్ కనెక్షన్లు ప్రధాన డ్రైనేజీకి అనుసంధానం చేయాలని సూచించారు. అదేవిధంగా, డ్రైనేజీల్లో చెత్త చేరకుండా ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలని తెలిపారు. బస్టాండ్ రోడ్డును 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్లకు విస్తరించి ఇంటర్మీడియట్ రోడ్డుగా మార్చే ప్రతిపాదనలు సిద్ధం చేసి,త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆదే శించారు. బస్సుల రాకపోకలకు ఎటువంటి అంతరా యం లేకుండా చర్యలు తీసుకోవాలని, చిన్నపాటి మరమ్మ తులు కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు.



**రైతుల ఆర్థికాభివృద్ధికి ఎఫ్‌పీవోలు**

తంబళ్లపల్లి మండలంలోని రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సంఘం (ఎఫ్‌పీవో) కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి ఇటువంటి కేంద్రాలు కీలకమని పేర్కొన్నారు.రైతుల నుండి నేరుగా హార్టి కల్చర్ పంటలను సేకరించి, గ్రేడింగ్, నాణ్యమైన ప్యాకింగ్ చేసి మార్కెటింగ్ చేయడం ద్వారా మధ్యవర్తుల ప్రమే యం తగ్గి రైతులకు మెరుగైన ధరలు లభిస్తాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో మరిన్ని ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేసి రైతులను సమూహాలుగా బలోపేతం చేయాలని, తద్వారా వ్యవసాయ రంగానికి మరింత ఉత్సాహం చేకూరు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి సుభాషిణి, డిపిఓ రాధమ్మ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ త్యాగరాజు, డీఈ మునిరాజా, జేఈ వెంకటరమణ, మండల అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఆదర్శం కావాలి




**రేణిగుంట –, మార్చి 26:** గ్రామీణ ప్రాంతవిద్యార్థులు రాష్ట్రానికి ఆదర్శం కావాలని సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి అన్నారు. రేణిగుంట మండలం విప్పమాని పట్టేడ పాఠశాల ఆవరణంలో వేమాపురం సంజీవరెడ్డిమెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. వార్షికోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణంలోఏర్పాటు చేసిన వేమాపురం సంజీవరెడ్డి కళావేదికనుగ్రామ సర్పంచ్, వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్‌వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వి లక్ష్మీపతి రెడ్డి ప్రారంభోత్సవం చేసి పాఠశాల వార్షికోత్సవాన్ని ప్రారంభించడంజరిగినది. సర్పంచ్ వి. లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూమాగ్రామ పంచాయతీలో 1961 వ సంవత్సరం పాఠశాల ఏర్పడినది. సుమారు 65 సంవత్సరములు చరిత్ర గలిగిన పాఠశాలను అంచలంచలుగా అభివృద్ధి చేసుకుంటూఅదే విధంగా ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రంతీసిపోకుండా ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలనుఅభివృద్ధి చేశామని అన్నారు. అదేవిధంగా కార్యక్రమంలోప్రైవేటు పాఠశాలల కన్నా అధికముగా వారి దినచర్యదగ్గర నుండి వారి విద్యా బోధన వారి ఆహారపు అలవాట్లు వారు పెద్దలపట్ల నడుచుకోవలసిన పద్ధతులు అదే విధంగా వారు ఆట పోటీల్లో పాల్గొని వారికి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాలు పాఠశాలలో ఏర్పాటు చేశానని తెలియజేశారు. తదుపరి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆట పోటీలతో పాటు విద్యలో కూడా వారికి కావలసినటువంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేశానని అన్నారు. ఆట పోటీలలో పాల్గొన్నటు వంటి ప్రతి ఒక్క విద్యార్థికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలను అంద జేశారు. భవిష్యత్తులో మా పాఠశాలను హైస్కూల్ స్థాయికి తీసుకెళ్తామని దానికి ప్రభుత్వం సహకరించి మా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు యుగంధర్ మాట్లాడుతూ పాఠశాలలో మొదటిసారిగా వార్షికోత్సవం నిర్వహించడం, వార్షికోత్సవానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన వేమాపురం సంజీవరెడ్డి మెమో రియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మీపతి రెడ్డికి అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డికి అధ్యాపక బృందం జాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కైలాస ధామంకు విరాళం

**- ప్రశాంత అంతిమయాత్రకు సహకారం**

**చంద్రగిరి –, మార్చి 26 :** కైలాస దామంకు విరాళం ఇవ్వటం ప్రశాంతఅంతి మయాత్రకు సహకారం అందించటమేనని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిఅన్నారు. చంద్రగిరి పట్టణ సమీపంలో నిర్మిస్తున్న కైలాస ధామానికి ఇప్పటికేపలువురు ఇతోదీకంగా విరాళాలు అందించారు. అదేవిధంగా గురువారం చంద్రగిరిమండలం, నరసింగాపురం గ్రామానికి చెందిన కొత్తపాటి ఈశ్వర్ రెడ్డి,మాధవరెడ్డి,సుందరామి రెడ్డి బ్రదర్స్ 50,116 రూపాయలను కైలాస ధామంకు విరాళంఅందించారు. ఈ మేరకు దాతలు 50,116 రూపాయల చెక్కును ఎమ్మెల్యేకుఅందజేసారు. ఎమ్మెల్యే, కైలాస దాము కమిటీ సభ్యులు దాతలకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రగిరి పట్టణప్రజలకు అంతిమయాత్ర నిర్వహించటం దీర్ఘకాలంగా ఓ పెద్ద సమస్యగాఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గ్రామ ప్రజలునాయకులు అందరి సహకారంతో కైలాస దామం నిర్మాణానికి నాంది పలికామన్నారు. కైలాస ధామంకు కావలసిన స్థలాన్ని స్థానికులు రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు విరాళంగా అందించారని గుర్తు చేశారు. పలువురు తమకు తోచిన రీతిలోశక్తి కొలది విరాళాలు అందించారన్నారు. అందరి సహకారంతో త్వరలోనే కైలాసధామ నిర్మాణం పూర్తి చేయబోతు న్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌వీరంగారి రమేష్ రెడ్డి, కమిటీ సభ్యులు నాగరాజ నాయుడు తదితరులుపాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటా

**- గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా**

**- గ్రంథాలయ ఛైర్మన్‌కి సన్మానం**



**రేణిగుంట – మార్చి 26 :** తిరుపతి, చిత్తూరు ఉభయ జిల్లాలగ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఛైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు.గ్రంధాలయ ఛైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డికి రేణిగుంట పట్టణంలో గురువారం రాత్రిబస్టాండ్ ఆవరణంలోతెలుగుదేశం పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గురవారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, హిందూపురం శాసనసభ్యుడు బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులకు తాను రుణపడి ఉంటానని అన్నారు.అధినాయకుల తనపై విశ్వాసంతో ఉభయ జిల్లాల ఛైర్మన్‌గా నియమించారని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఎల్లవేళలా పనిచేస్తానని ఆయన అన్నారు అనంతరం రేణిగుంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు పూలమాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో రేణిగుంట క్లస్టర్ ఇన్‌చార్జి డి.పుష్పనాదం, మైనార్టీ నాయకుడు నవాబ్, విద్యాసాగర్, అఫ్రోజ్, ఏలుమలై రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దూడల యాజమాన్యం, పోషణలో మెలకువలు పాటించాలి

**- గౌడసానిపల్లెలో లేగ దూడల ప్రదర్శన..**





**తంబళ్లపల్లి మార్చి 26:** దూడల యాజమాన్యం, పోషణలో మెలకువలు పాటించాలని పశు సంవర్ధక శాఖ ఏడీలు సుమిత్ర,శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం ఎద్దుల వారిపల్లె పంచాయతీ గౌడసాని పల్లెలో పశు సంవర్తక శాఖ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి 46 దూడలను రైతులు ప్రదర్శనకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాడి రైతుల అభి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను వివరిం చారు. పాడి సంరక్షణ, అధిక పాల దిగుబడికి చేపట్టాల్సిన యాజమాన్యం పద్ధతులు, పశువులు, జీవాలకు వచ్చే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలను పశు వైద్యాధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రదర్శనకు వచ్చిన ఉత్తమ, మేలు జాతి దూడలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. అలాగే దూడలకు పలు రకాల మందుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి,పెద్దమండ్యం పశువైద్యాధికారులు విక్రం రెడ్డి, ఉస్మాన్, పశువైద్య సిబ్బంది హేమాపతి, శిరీష, దేవేంద్ర, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## మైనింగ్ కాంట్రాక్టర్ల పర్యటన కలకలం..

**తంబళ్లపల్లి- మార్చి 26:** తంబళ్లపల్లెకు సమీపంలోని పుణ్యక్షేత్రం మల్లయ్య,సాదు కొండల్లో మళ్ళీ మైనింగ్ కలకలం రేపింది. గురువారం మధ్యాహ్నం మైనింగ్కాంట్రాక్టర్ల బృందం సభ్యులు(నలుగురు) మల్లయ్యకొండకు వెళ్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. అక్కడ మైనింగ్ పై చర్చించుకుంటుండగా గమనించిన భక్తులు స్థానికులకు సమాచారం ఇచ్చారు. స్థానికులు, భక్తులు మల్లయ్య కొండ కింద వారిని మాట్లాడే ప్రయత్నం చేయగా..వారు వేగంగా వెళ్లిపోయినట్టు స్థానికులు తెలిపారు.కాగా ఇటీవలి కాలంలో మైనింగ్ అధికారులు మల్లయ్యకొండలో పలుమార్లు పర్యటించడంతో స్థానికులు, భక్తుల్లో ఆందోళన నెలకొంది.

## బాల్యవివాహాలపై కళాజాత చైతన్యం



**కేవీబీపురరు, మార్చి 26:** బాల్యవివాహాల నిర్మూలనతో పాటు మాతా, శిశు మరణాలను తగ్గించడం, బాలికల విద్యను పరిరక్షించడం, స్కూల్ డ్రాప్అవుట్ సమస్యను నివారించడం లక్ష్యంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిచ్చాటూరు ఆధ్వర్యంలో కేవీబీపురం మండలంలోని కోవనూరు, పెరిందేశం గ్రామాల్లో కళాజాత కార్యక్రమం నిర్వహించారు.

గ్రామీణ ప్రజల్లో చైతన్యం కలిగించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళా బృందం పాటలు, నాటికల రూపంలో సందేశాలను అందించి గ్రామస్థులను ఆలోచింపజేసింది. చిన్న వయసులో వివాహాలు జరగడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, అలాంటి అనర్థాలను అరికట్టేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాల్సిన అవసరం ఉందని కళాజాత ద్వారా వివరించారు. బాల్యవివాహం అనేది కేవలం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాక సమాజ భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక సమస్య అని స్పష్టం చేశారు. అలాగే చిన్నారులపై పెళ్లిళ్ల భారం మోపడం వల్ల మాతా-శిశు మరణాలు పెరిగే ప్రమాదం ఉందని, బాలికలు చదువు మానేసే పరిస్థితులు ఏర్పడతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా బి. గోపాల్, సీహెచ్. క్రాంతి, ఏ. వెంకటేశ్వర్లు కళాబృందం ప్రజల్లో చైతన్యం నింపేలా పాటలు, నాటికలు ప్రదర్శించి విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కె. రాజేశ్వరి, బి. కల్పలత పాల్గొన్నారు.

## బాలికల సైనిక్ స్కూల్ ఫలితాల్లో విశ్వం స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**తిరుపతి-మార్చి 26:** 2026--2027 విద్యా సంవత్సరానికి 6వ తరగతిప్రవేశార్థం నిర్వహించిన కిట్టూరు బాలికల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశ్వంవిద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుస్తూ ఘన విజయాన్ని సాధించారు.ఈ పరీక్షలో విశ్వంవిద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఆర్. చతుర, సి. జోషిత, ఎస్. అజిత కేశ, హెచ్.అనన్య, డి. దీప జస్విని, వి. జీవిష్ణోం, పి. లాస్య, డి. జస్విత, కె. మోక్ష ప్రహర్షిత, ఎన్.గుహ ప్రవస్తి, కె.లక్ష్మీ సాయిశ్రీ, కె. వైష్ణవి ఎంపికైనట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియారాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డా. యన్. విశ్వనాథ రెడ్డితెలిపారు.అలాగే 2026 ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లోనూ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ప్రథమ ర్యాంకులు సాధిస్తూ, అత్యధిక మార్కులతో విశ్వం విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.గత 36 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్ స్కూల్స్, నవోదయవిద్యాలయాలు, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షల్లో విశ్వం విద్యా సంస్థలు నిరంతరం ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయని ఆయన తెలిపారు.ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ యన్. తులసివిశ్వనాథ్ మరియు అకాడమిక్ డైరెక్టర్ యన్. విశ్వ చందన్ రెడ్డి అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత

# పల్లెల్లో ఆరోగ్య సేవలు బలోపేతం

**- 'మీ ఇంటికి మీ డాక్టర్' కార్యక్రమానికి శ్రీకారం**

**- తిరుపతిలో మొబైల్ మెడికల్ యూనిట్ ప్రారంభించిన కలెక్టర్**



**తిరుపతి రూరల్ -? , ఫిబ్రవరి 26:** గ్రామీణప్రాంతాల్లో నివసించే పేదలకు నాణ్యమైన వైద్యసేవలను అందించేందుకు 'మీ ఇంటికి మీ డాక్టర్' కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (రెక్) సీఎస్ఆర్ నిధులతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తు న్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకంగా రూపొం దించిన ఈ మొబైల్ వాహనం ద్వారా మారుమూల గ్రామాల్లో నివసించే ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. రోజుకు సుమారు 100 మంది రోగులకు అవుట్‌పేషెంట్ సేవలు, అవసరమైన మందులు అందించనున్నారని తెలిపారు. వైద్యుడు, స్టాఫ్ నర్స్, ఇద్దరు ఫార్మసిస్టులు, డ్రైవర్‌తో కూడిన బృందం ఈ వాహనంలో పని చేస్తుందని, ప్రతిరోజూ రెండు నుంచి మూడు గ్రా మాలను సందర్శిస్తూ సేవలు అందిస్తారని చెప్పారు. అవసరమైతే రోగులను సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 8.40 కోట్ల వ్యయంతో ఏడు జిల్లాల్లో ఈ వాహనా లను ప్రవేశపెట్టగా, తిరుపతి జిల్లా ఎంపిక కావడం విశేషమన్నారు.



ఈ కార్యక్రమం ద్వారా టీకాల కవరేజ్ పెంపుతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధుల నియంత్రణకు సహకారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవల తిరుపతిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆధునిక బ్లడ్ బ్యాంక్ ప్రారంభించామని, త్వరలో మొబైల్ బ్లడ్ బ్యాంక్‌ను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మయూరి, కార్యదర్శి ప్రతీత్, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాధా, ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. రవి ప్రభు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి భారీ పెట్టుబడి ప్రాజెక్టు

**- రూ.1.35 లక్షల కోట్ల స్టీల్ ప్లాంట్**

**- లక్ష మందికి ఉపాధి అవకాశాలు**

**సిఆర్ రాజన్**



**తిరుపతి రూరల్ – ఫిబ్రవరి 26:** రాష్ట్రపారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చే మరో భారీ పెట్టుబడిప్రాజెక్టు లభించిందని రాష్ట్ర వన్నెకుల క్షత్రియకార్పొరేషన్ ఛైర్మన్ సిఆర్. రాజన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ., అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్-నిప్పన్ స్టీల్ సంస్థలు సంయుక్తంగా భారీ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నాన్నట్లు తెలిపారు. సుమారు రూ.1.35 లక్షల కోట్ల వ్యయంతో 560 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్ట నున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా కలిపి దాదాపు లక్ష మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని వెల్లడించారు. రాష్ట్రానికి ఈ ప్రాజెక్టును తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు.ప్రాజెక్టుపై ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉత్పత్తి లక్ష్యాల ప్రకారం 2030 జూన్ నాటికి సంవత్సరా నికి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ప్రారంభించి, అదే ఏడాది డిసెంబర్ నాటికి రెండో ఫర్నేస్ ద్వారా 10.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు ఫోర్ లేన్ రహదారులు, అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందనున్నాయని చెప్పారు. స్థానిక యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర అభివృద్ధికి మైలు రాయిగా నిలిచే అవకాశ ముందని, నిరుద్యోగ సమస్య తగ్గింపులో కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, టీడీపీ నాయకులు మోహన్ రెడ్డి, శేషాద్రి, బాలాజీ రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ దిశగా జనగణన-2027

**- సీఎన్ఎన్ యాప్‌తో పూర్తిగా ఆన్‌లైన్ ప్రక్రియ**

**- ట్రైనర్లకు కలెక్టర్ దిశానిర్దేశం**




**తిరుపతి రూరల్ -, మార్చి 26:** జనగణనను ఎన్నికల నిర్వహణ మాదిరిగానే క్రమబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. జనగణన-2027లో భాగంగా హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్ఎల్ఓ) ఫీల్డ్ ట్రైనర్లకు తిరుపతి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దాదాపు 15 సంవత్సరాల విరామం తర్వాత నిర్వహిస్తున్న ఈ జనగణనలో పలు కీలక మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఈసారి జనగణన పూర్తిగా ఆన్‌లైన్ యాప్ (సిఎన్ఎన్ యాప్) ఆధారంగా నిర్వహించబడుతుందని, దీని వల్ల ఫీల్డ్ సిబ్బందిపై పని భారం తగ్గుతుందని చెప్పారు. గతంలో ఉన్నట్లుగా పత్రాల ఆధారిత విధానం లేకుండా ప్రక్రియ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. తొలిసారిగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 16 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. జనగణన ఒక చట్టబద్ధ కార్యక్రమం కావడంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాల క్రమంలో సెన్సస్ అధికారులకు ఎస్వీ యూనివర్సిటీలో, మాస్టర్ ట్రైనర్లకు విజయవాడలో ఇప్పటికే శిక్షణ అందించామని తెలిపారు. ప్రస్తుతం మార్చి 26, 28, 29 తేదీలలో జిల్లా స్థాయిలో ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ జరుగుతోందన్నారు. ఈ శిక్షణ అనంతరం ట్రైనర్లు తమకు కేటా యించిన మండలాలు, మున్సిపాలిటీలలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. చార్జ్ అధికారులతో సమన్వయం చేసుకుని టీమ్‌గా పనిచేయాలని సూచించారు. జనగణన విజయవంతంగా నిర్వహించడంలో ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, మాస్టర్ ట్రైనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



